**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 18.10.2026** **సమయం: 12.30 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. క్యాన్సర్ చికిత్సకు గుర్తింపు పొందిన 137 నాన్ షెడ్యూల్డ్ మందులపై ట్రేడ్ మార్జిన్ హేతుబద్ధీకరణ ద్వారా క్యాన్సర్ వైద్య ఖర్చులను గణనీయంగా తగ్గించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.
2. మధ్యప్రదేశ్ లోని, గ్వాలియర్‌లో నిన్న అర్ధరాత్రి శీతలా మాత ఆలయ ప్రహారి గోడను లారీ ఢీకొన్న ఘటనలో 12 మంది భక్తులు మరణించగా, మరో 39 మంది తీవ్రంగా గాయపడ్డారు.
3. ఆంధ్రప్రదేశ్, కేరళ, మాహే, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా 'ఏషియన్ పారా గేమ్స్-2026' ఈరోజు ప్రారంభమవుతాయి.

..............................................................

**NPPA-CANCER DRUGS**

క్యాన్సర్ చికిత్సను మరింత అందుబాటులోకి తెచ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫార్మాస్యూటికల్స్ విభాగం పరిధిలోని నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ... ప్రజా ప్రయోజనాల దృష్ట్యా గుర్తింపు పొందిన 137 నాన్-షెడ్యూల్డ్ క్యాన్సర్ మందులపై ట్రేడ్ మార్జిన్ హేతుబద్ధీకరణ చేపట్టింది. ఈ నిర్ణయం ద్వారా మందులపై ఉండే అధిక లాభాలను నియంత్రించి, క్యాన్సర్ వైద్య ఖర్చులను గణనీయంగా తగ్గించనున్నారు. ఈ తాజా చర్యతో సదరు మందుల గరిష్ఠ ధరలు వాటి ప్రస్తుత ధరలను బట్టి ఏకంగా 70 శాతం వరకు తగ్గే అవకాశం

ఉందని కేంద్ర రసాయన, ఎరువుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. సవరించిన ఈ కొత్త ధరలు వచ్చే నెల 9వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. రిటైలర్లు, ఆసుపత్రులు కేవలం తగ్గిన ధరలకే మందులను విక్రయించడంతో పాటు, తమ ఫార్మసీలలో ఆ వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. వినియోగదారులు మందుల సవరించిన ధరలను 'ఫార్మా సహీ దామ్' యాప్ ద్వారా లేదా NPPA అధికారిక వెబ్‌సైట్‌లో సులభంగా చెక్ చేసుకోవచ్చని సూచించారు. తయారీదారులు, డిస్ట్రిబ్యూటర్లు, రిటైలర్లు, ఆసుపత్రులు ఈ నిబంధనలను కచ్చితంగా పాటించేలా రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్లు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. 2019లో 42 క్యాన్సర్ మందులపై చేపట్టిన పైలట్ ప్రాజెక్ట్ విజయవంతం కావడంతో, ఇప్పుడు మరింత విస్తృతంగా 137 మందులకు ఈ విధానాన్ని వర్తింపజేసినట్లు NPPA పేర్కొంది.

NSD

**GWALIOR-ACCIDENT**

మధ్యప్రదేశ్, గ్వాలియర్‌లో నిన్న అర్ధరాత్రి చినౌర్ రోడ్డులోని శీతలా మాత ఆలయ ప్రహరీ గోడను అదుపుతప్పిన ఒక లారీ వేగంగా వచ్చి ఢీకొన్న ఘటనలో 12 మంది భక్తులు మరణించారు. మరో 39 మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసు బారికేడ్లను బద్దలుకొంటూ దూసుకొచ్చిన ఈ లారీ.. కొండ ప్రాంతం నుంచి వేగంగా కిందకు వచ్చి రోడ్డుపై ఉన్న భక్తులపైకి దూసుకెళ్లింది. వరి ధాన్యంతో వెళ్తున్న లారీ అర్ధరాత్రి ప్రాంతంలో అదుపుతప్పి, శీతలా మాత ఆలయం వైపు వెళ్తున్న భక్తులపైకి దూసుకెళ్లిందని గ్వాలియర్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ధర్మవీర్ సింగ్ యాదవ్ తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

NSD

**PREZ VP PM - MP ACCIDENT**

గ్వాలియర్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు.

ప్రధాని జాతీయ సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు 2 లక్షల రూపాయల చొప్పున ఎక్స్-గ్రేషియా ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు.

NSD

**FSSAI**

తేయాకులో పురుగుమందుల అవశేషాల నియంత్రణకు సంబంధించి భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ కీలక ముసాయిదా సవరణలను జారీ చేసింది. ప్రతిపాదిత నిబంధనల ప్రకారం... టీలో 'అసిట్రమిడ్' పురుగుమందు అవశేషాల గరిష్ట పరిమితిని కిలోగ్రాముకు 20 మిల్లీ గ్రాములుగా, అలాగే 'ఇమిడాక్లోప్రిడ్' పరిమితిని కిలోగ్రాముకు 50 మిల్లీ గ్రాములుగా నిర్దేశించాలని ప్రతిపాదించారు. ఆహార భద్రత ప్రమాణాలను మరింత పటిష్టం చేసే దిశగా FSSAI ఈ ముసాయిదా సవరణలను ప్రకటించింది.

NSD

**MORN KOLKATA-STAMPEDE**

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని చోర్బాగాన్ దుర్గాపూజ పందిరిలో నిన్న సాయంత్రం సంభవించిన తొక్కిసలాటలో మరణించిన వారి సంఖ్య 19కి చేరింది. మహాసప్తమి వేడుకల సమయంలో జరిగిన ఈ తొక్కిసలాటలో మరో 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే కోల్‌కతా మెడికల్ కాలేజీ, ఆర్.జి. కర్ మెడికల్ కాలేజీ, ఎన్.ఆర్.ఎస్. మెడికల్ కాలేజీ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలాన్ని, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారి, ఆరోగ్య మంత్రి, ఇతర ఉన్నతాధికారులు సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సువేందు అధికారి మాట్లాడుతూ...

**బైట్ ... సువేందు అధికారి**

NSD

**NITIN NABIN - KOLKATA**

కోల్‌కతాలోని చోర్‌బగాన్ సార్వజనీన్ పూజా పందిరిలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల బీజేపీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు నితిన్ నబిన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధితులకు అధికార యంత్రాంగం ద్వారా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు దుర్గామాత శాంతి చేకూర్చాలని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన ప్రార్థించారు.

NSD

**TRUMP-RUSSIA SANCTIONS**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యాపై విధించాల్సిన కీలక ఆంక్షలను 60 రోజుల పాటు తాత్కాలికంగా నిలిపివేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో పెరుగుతున్న ఉద్రిక్తతల నడుమ, జాతీయ ప్రయోజనాల రీత్యా ఈ ఉత్తర్వులు జారీ అయినట్లు విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో తెలిపారు. అయితే కాంగ్రెస్ ఆమోదించిన ఈ ఆంక్షలను అకస్మాత్తుగా ఆపడంపై అమెరికాలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు వాషింగ్టన్ తీరుపట్ల జెలెన్స్కీ నిరాశ వ్యక్తం చేయగా, రష్యా ప్రత్యేక రాయబారి కిరిల్ ద్మిత్రివ్ ఈ నిర్ణయాన్ని చారిత్రాత్మకమని స్వాగతించారు. ఈ పరిణామం ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో, ఇరు దేశాల దౌత్య సంబంధాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

NSD

**IMD-WEATHER**

ఆంధ్రప్రదేశ్, కేరళ, మాహే, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే రాజస్థాన్, తూర్పు ఉత్తరప్రదేశ్, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, మరాఠ్వాడా, మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, లక్షద్వీప్ లోని పలు ప్రాంతాలలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. NSD

**ASIAN PARA GAMES 2026**

జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా 'ఏషియన్ పారా గేమ్స్-2026' ఈరోజు ప్రారంభమవుతా . గతంలో సాధించిన రికార్డు స్థాయి పతకాల జోరును ఈసారీ కొనసాగించాలనే పట్టుదలతో భారత పారా అథ్లెట్లు బరిలోకి దిగుతున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ ఐదో ఎడిషన్ క్రీడల్లో 45 నేషనల్ పారాలింపిక్ కమిటీల నుంచి సుమారు 3 వేల మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు.

NSD

**DELHI HALF MARATHON CONCLUSION**

ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వేదికగా జరిగిన 21వ ఎడిషన్ 'ఢిల్లీ హాఫ్ మారథాన్' ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. దేశ రాజధానిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ మారథాన్‌లో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, జమ్ము-కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. వివిధ వర్గాలకు చెందిన వేలాది మంది ప్రజలు ఈ మారథాన్‌లో పెద్దఎత్తున భాగస్వామ్యులయ్యారు. కాగా, మారథాన్ ముగియడంతో ట్రాఫిక్ ఆంక్షలను ఎత్తివేసినట్లు ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

NSD

**WOMEN’S CRICKET**

మహిళల క్రికెట్‌లో భాగంగా భారత్, జింబాబ్వే జట్ల మధ్య నేడు రెండో టీ20 మ్యాచ్ జరుగుతుంది. రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగే ఈ మ్యాచ్, రాత్రి 7 గంటలకు ప్రారంభం అవుతుంది.  స్మృతి మంధాన నేతృత్వంలోని భారత జట్టు శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో విజయం సాధించి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

NSD

**SWATI DP-II 18-10-2026**

**TRUMP-RUSSIA SANCTIONS**

US President Donald Trump has suspended several sanctions targeting Russia, just two days before they were due to take effect, amid growing tensions with Ukrainian President Volodymyr Zelensky. Mr. Trump issued an executive order on Friday, stating that suspending certain sanctions was in the national interest of the United States.

US Secretary of State Marco Rubio yesterday said that the suspension will consist of a 60-day pause intended to analyse the impact on the global economy. The move has drawn criticism from US lawmakers, as the sanctions had been approved by Congress and signed into law in September.Ukrainian President Volodymyr Zelensky expressed disappointment over Washington's decision, accusing the United States of disregarding the sanctions. Relations between Washington and Kyiv have deteriorated further amid disagreements over military support for Ukraine and a controversial deal involving Russian diesel imports.

The two leaders have also exchanged sharp remarks in recent days. Mr. Zelensky made an apparent reference to Mr. Trump's criticism when he said he was pleased to be among real leaders at a European Union summit. Mr. Trump had earlier described Mr. Zelensky as more difficult to deal with than Russian President Vladimir Putin. The sanctions legislation authorised the US President to impose tariffs of up to 100 per cent on imports from major purchasers of Russian oil and gas, including China and India. It also provided for sanctions against senior Russian officials, financial institutions and vessels allegedly used to circumvent existing restrictions.Meanwhile, Russian presidential envoy Kirill Dmitriev welcomed the suspension, describing it as an important and historic moment. In a post on social media, he said the sanctions could have caused serious damage to the US and global markets, arguing that economic cooperation would benefit both countries.

<><><>**VISHAL/NET/0858 HRS**

**SWATI MP-I 18-10-2026**

**WOMEN'S CRICKET**

In Women's Cricket, India will take on Zimbabwe in the second T20 International at the Shaheed Veer Narayan Singh International Cricket

Stadium in Raipur today. The match will begin at 7 PM Indian Standard Time. Led by Smriti Mandhana, India lead the three-match series, 1-nil after securing a four-wicket victory in the opening match at the same venue on Friday. In a special initiative, female spectators have been allowed free entry to all three T20 Internationals following a suggestion by Chhattisgarh Chief Minister Vishnu Deo Sai. The third and final T20 International will be played on the 20th of this month. This is the first bilateral women's cricket series between India and Zimbabwe. The T20 series will be followed by a three-match One Day International series in Vadodara, with matches scheduled for the 23rd, 25th and 28th of this month. <><><>**CB/NET/0531**

**SWATI::DIVYA MP-I 18-10-2026**
**GWALIOR-ACCIDENT**

In Madhya Pradesh, twelve people were killed and 39 others injured after an out-of-control truck crashed into the outer wall of the Sheetla Mata Temple on Chinaur Road in Gwalior last night. The vehicle reportedly broke through police barricades, rolled down a steep slope and ploughed into devotees gathered on the road, crushing several pilgrims before coming to a halt. According to Senior Superintendent of Police (SSP) Dharmveer Singh Yadav, the accident occurred at around 1.30 AM when a truck loaded with paddy went out of control, hit devotees heading towards the Sheetla Mata Temple and crashed into the temple wall. The impact of the collision also caused the temple wall to collapse, triggering panic at the spot. Police and local residents rushed to the scene, rescued the injured and shifted them to nearby hospitals for treatment.Two police personnel who were on duty at the spot were also injured, and are undergoing treatment in the hospital.
<><><>**ABHINAV GOEL, BHOPAL, MAIL/ 0723 HRS.**

**FSSAI**

The Food Safety and Standards Authority of India (FSSAI) has notified draft amendments proposing Maximum Residue Limits (MRLs) for two pesticides, acetamiprid and imidacloprid, in tea. The draft Food Safety and Standards (Contaminants, Toxins and Residues) Amendment Regulations, 2026, propose maximum residue limits of 20 milligrams per kilogram for acetamiprid and 50 milligrams per kilogram for imidacloprid in tea.

**ASIAN PARA GAMES 2026**

The Asian Para Games 2026 will officially open at Aichi-Nagoya in Japan, today, with India aiming to build on its record medal haul at the previous edition. The fifth edition of the continental sporting event will bring together around three thousand athletes from 45 National Paralympic Committees. The Games will continue until 24th of this month, with competitions across 18 sports.

**SANJIO DP-I 18-10-2026**

**DELHI HALF MARATHON CONCLUSION**

The 21st edition of the Delhi Half Marathon has concluded at Jawaharlal Nehru Stadium in the National Capital. The Marathon witnessed participation from Union Minister of Parliamentary Affairs Kiren Rijiju, Delhi Chief Minister Rekha Gupta, Jammu and Kashmir Chief Minister Omar Abdullah and others. People from all groups of life participated in the event. Meanwhile the Delhi Traffic Police informed that the traffic restrictions imposed in connection with the event have been lifted, and traffic movement has been restored on the affected roads.

**<><>SAMARTH/RISHU/1012**

**SANJIO DP-I 18-10-2026**

**PREZ VP PM - MP ACCIDENT**

President Droupadi Murmu and **Vice-President CP Radhakrishnan have** expressed condolences on the loss of lives in a road accident in Gwalior, Madhya Pradesh. In a social media post, the President has prayed for the swift recovery of those injured. Prime Minister Narendra Modi also expressed grief at the mishap. Mr Modi has announced an ex-gratia of 2 lakh rupees from the Prime Minister's National Relief Fund for the next of kin of each of those who lost their lives and fifty thousand rupees for those injured.

**<><>RISHU/SAMARTH/1016**

**SWATI MP-I 18-10-2026**

**NPPA-CANCER DRUGS**

The National Pharmaceutical Pricing Authority (NPPA), under the Department of Pharmaceuticals, has undertaken trade margin rationalisation (TMR) for 137 identified non-scheduled anti-cancer drugs in the public interest. The initiative aims to curb excessive trade margins, make cancer treatment more affordable and improve access to anti-cancer medicines. The move is expected to reduce the maximum retail prices

(MRPs) of the identified medicines by up to 70 per cent, depending on their existing price structures. The Ministry of Chemicals and Fertilizers has said that the revised prices will come into effect on the 9th of next month. Retailers and hospitals will be required to charge the reduced prices and display the revised prices in their pharmacies.

Consumers can check the revised prices of medicines through the Pharma Sahi Daam app and the NPPA website. The Ministry said State Drug Controllers would take necessary steps to ensure compliance by manufacturers, distributors, retailers, hospitals and other medical institutions. The Ministry added that the initiative builds on the success of the NPPA's 2019 pilot exercise, under which trade margins on 42 anti-cancer drugs were capped at 30 per cent. Following that exercise, the maximum retail prices of 526 brands of non-scheduled anti-cancer medicines were reduced by up to 90 per cent. The latest measure aims to control excessive trade margins across distribution and retail channels while safeguarding legitimate manufacturer revenues and preventing artificial shortages in the market.

<><><>**CB/ANAND/0730 HRS**

**SWATI MP-I 18-10-2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over parts of Andhra Pradesh, Kerala, Mahe, South Interior Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal today. According to IMD, isolated places over Rajasthan, East Uttar Pradesh, Konkan, Goa, Madhya Maharashtra, Marathwada, Madhya Pradesh, Odisha, Chhattisgarh, Telangana and Lakshadweep are expected to witness thunderstorms accompanied with lightning and gusty winds today. Meanwhile, the Met Department has predicted clear weather over Delhi for the next for days.

<><><>**RISHU/0706 HRS**

**SANJIO DP-I 18-10-2026**

**NITIN NABIN - KOLKATA**

BJP President and Rajya Sabha MP Nitin Nabin has expressed grief over the tragic loss of lives in the heartbreaking incident at the Chorbagan Sarbojanin Puja pandal in Kolkata. In a social media post, Mr Nabin said that the administration is providing all possible assistance to the affected individuals. He prayed to goddess Durga that she grants peace to the departed souls, ensures swift recovery for the injured, and bestows strength and patience upon the grieving families to endure this immeasurable sorrow.

**<><>AKSHIT/1128**